శ్రీరస్తు

మానసబోధ శతకము

శ్రీ విశాఖపట్టణపుజిల్లా శ్రీపార్వతీపుర
నివాసుండును సహజపాండిత్యవిలాసుండును
పరమభాగవతసేవా సముల్లాసుండును
భగవద్దాసుండును నగు శ్రీ తాత
రామయోగికవిచే భగవద్భక్తుల
కత్యంతోపయుక్తంబుగా నీ
మానసబోధంబను కంద
పద్య శతకంబు విరచింపం
బడి తనికెళ్ళ ప్రకాశ
శాస్త్రిగారిచే
సవరింపంబడి

పార్వతీపురం హైమవతీ ముద్రాక్షరశాల
యందు ముద్రింపంబడి ప్రచురింపబడియె.

1st Edition 500 copies] [Price 0-0-9
1—7—1913

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

హరినామామోఘశతకము.

క॥ శ్రీలక్ష్మీహృదయాబ్జవి। లోలుని విలసత్కృపాపాంగు
నభృతది। క్పాలుని మునిపాలుని స। చ్ఛీలుని సంతతము
హరిభజింపుము మనసా॥ ౧

క॥ కృష్ణుని దీనజనావన। తృష్ణుని దుర్జననిరాకరిష్ణుని శుభ
వ। ర్ధిష్ణుని శ్రీవిష్ణుని రణ। జిష్ణుని సంతతము హరిభజింపు
ము మనసా॥ ౨

క॥ మైత్రావరుణిప్రముఖ। స్తోతృని లోకనటనైకసు
త్రాతృని శివస। న్నుతుని సుచరితుని సవి। తృని సంతత
ము హరిభజింపుము మనసా॥ ౩

క॥ శ్రీకరుణాకరు సుజనవ। శీకరు బ్రహ్మాదిదివిజ శేఖరు
గుణర। త్నాకరు నరిభీకరు ల। క్ష్మీకరు సంతతము హరి
భజింపుము మనసా॥ ౪

క॥ చారువనమాలికాధర। హారుని సుమనోమనోవిహా
రుని రమ్యా। కారుని సంతాప్రణాశునా। సీరుని సంతత
ము హరిభజింపుము మానసా॥ ౫

క॥ దివ్యుని నిగమాగమసం। స్తవ్యుని సనకాదివిన మిత
వ్యుని శుభదా। తవ్యుని గుణభవ్యుని సుర। సేవ్యుని సం
తతము హరిభజింపుము మానసా॥ ౬

క॥ శౌరిన్ సకలాంతస్థం। చారిం ద్రిజగద్ధితానుసారిన్
మురరం। హారిన్ సహోదరీకృత। సీరిన్ సంతతము
హరిభజింపుము మానసా॥ ౭

క॥ పుణ్యుని విచ్ఛిన్నభవా। రణ్యుని నాపన్న జనశరణ్యుని
విభవా। గణ్యుని నాశ్రితవరదా। ప్రీణ్యుని సంతతము
హరిభజింపుము మానసా॥ ౮

క॥ ధ్యేయుని చరాచరాత్మ। మేయుని విప్రులమహామా
హ్యేయుని జగదా। ధేయుని మనిశేయునినవి। ధేయు
ని సంతతము హరిభజింపుము మానసా॥ ౯

క॥ శ్రీదుఁ సురగణసేవిత। పాదుఁ సుజనానుమోదు బ
రిహృతసుమనః। ఖేదుఁ గృతపాతకవి। చ్ఛేదుఁ సం
తతము హరిభజింపుము మానసా॥ ౧౦

క॥ ఆద్యుని బ్రహ్మస్థానత్రయ। వేద్యుని కాలత్రయానవేద్యు
ని భవరు। గ్వైద్యుని నిరవద్యునిన। చ్ఛేద్యుని సంతత
ము హరిభజింపుము మానసా॥ ౧౧

క॥ బుద్ధుఁడనివనిరుద్ధునిగుణ। వృద్ధుని ననవరతసుఖసమృద్ధు
నిరిపుసం। క్రుద్ధునినయశుద్ధునిజయ। సిద్ధుని సంతత
ముహరిభజింపుము మనసా॥ ౧౨

క॥ పురుషోత్తమః కృపాళుః। కరిరాడ్వరదః పరిఫుల్లకమ
లదళాక్షు। స్మరసిజభవజనకోమాం। చిరమవతుయ
టంచుహరిభజింపుము మనసా॥ ౧౩

క॥ గోవిందముకుందమురా। రేవామనవాసుదేవ శ్రీధ
రహరిలో। నావ్యవమాంపాహిసదా। శ్రీవిష్ణోయను
చుహరిభజింపుము॥ ౧౪

క॥ ఆహవనిర్జితాహిత। దేహజలదసమనీల దేహాంఖ
గరా। ద్వాహాంభవనాశయభ। జేహమ్మని యెప్రుడు
హరిభజింపుము మనసా॥ ౧౫

క॥ కామజనకేనభక్తాని। కామేనత్రివిక్రమేణకమనీ
యగుణా। స్తోమేనసదాక్రియతాం। క్షేమం మమయ
నుచుహరిభజింపుము మనసా॥ ౧౬

క॥ ఆపన్నివారణాయమ। హాపాపనిబర్హణాయఅఖిలా
త్మహితా। వ్యాపకరూపాయనమ। శ్రీపతయేయను
చుహరిభజింపుము మనసా॥ ౧౭

క॥ మాయాకల్పితభువనని। కాయాదధిగతసమస్తకా
యాత్మసుముఖో। పాయాద్విష్ణుస్సతతం। శ్రీయోభవ
తుయనిహరిభజింపుము మనసా॥ ౧౮

క॥ నారాయణస్యజగదా।ధారస్య గదాధరస్యతాపస
జనమం।దారస్యనిత్యసత్య।శ్రీరక్షితియనుచుహరి
భజింపుముమనసా॥ ౧౯

క॥ పాలేయాచలధృతిగుణ।జాలేసిర్లలయశోవిశాలే
జగతీ।పాలేభక్తిర్నివసతు। శ్రీలోలేయనుచుహరి
భజింపుముమనసా॥ ౨౦

క॥ ఎక్కడిసుతులెక్కడిసతు।లెక్కడితలిదండ్రులెంచ
నిదిమాయయటం।చక్కటసంస్మృతిలోపల।జక్కక
సంతతముహరిభజింపుముమనసా॥ ౨౧

క॥ అంతకుడఖిలప్రాణుల।నంతమునొందింపనోడయుండై
యున్నాడు। చెంతకుజనరాదికని। శ్రీకాంతనుసంతత
ముహరిభజింపుముమనసా। ౨౨

క॥ వానరములీలనిముసం।బైనసుచలనంబులేకనటుని
టుదిరుగ। న్మానవుగదశుధమొదవును। శ్రీనిలయుం
డైనహరిభజింపుముమనసా। ౨౩

క॥ సంపదలనిత్యములుగను।తింపగబుత్రాదికంబుతిగ
మునుగాదూ। హింపనికదేనిపైనా। శింపకసంతత
ముహరిభజింపుముమనసా॥ ౨౪

క॥ జారునుభవబంధమ్మెడ।బారును బాపమ్ములణగబారు
భయమ్ముల్। దీరునుగోరికలన్నియు। జేరునుముక్తిర
మహరిభజింపుముమనసా॥ ౨౫

క॥ ధనమార్జించినయపుడా। ధనమును కాపాడునపుడు
దానివ్యయము జే।సినయపుడు దుఃఖమగు నెం। చిన
దత్యంతము విడి హరిభజింపుము మనసా॥ ౨౬

క॥ వనితలనిక్కోరునాభీ।స్తనభుజమూలములగాంచి తద్వ
యమోహంబును జెంది వారిగామించిన జెడియెద
వీవు హరిభజింపుము మనసా॥ ౨౭॥

క॥ దూషించినపుడు దుఃఖము। భూషించినయపుడు హర్ష
మురుబొందకని।శ్శేషసమత్వముగల్గి। విశేషంబగు భ
క్తి హరిభజింపుము మనసా॥ ౨౮

క॥ కాలమునకుం గోపడియును। జాలము విడువదగి తృష్ణ
జంపగ నెంచే। జాలక దుఃఖంచెడవిడి। శీలమొసంతతము
హరిభజింపుము మనసా॥ ౨౯

క॥ క్రోధంబిహ పరములకును। బాధాకరమగుట దాని
పాల్పడకతితి।క్షాధీనత నొందినను। శ్నేహంబగు భక్తి
హరిభజింపుము మనసా॥ ౩౦

క॥ కులమునశీలంబునదోర్బలమునవిద్యమున సుందర
త్వమునసుఖ। బలమునమదమూనక భా। సిలుగతిసం
తతము హరిభజింపుము మనసా॥ ౩౧

క॥ వారలుపెరవారలు తమ। వారలుపేరనక యెల్లవార
లనమతిని। వారలగా జింతింపుము। శ్రీరమణీరమణు హ
రిభజింపుము మనసా॥ ౩౨

క॥ ధనకనకవస్తువాహన। వనితాసుతసదనమందు వ
లవనివాంఛం। గని మోసపోక రూపిం। చినదిది మిథ్య
యని హరిభజింపుము మనసా॥ ౩౩

క॥ చేసితిని చేయుచుంటిని। చేసెదనని పల్కు దేహి చె
య్యులనెంచం। గా నరగున మృత్యువుగాను। చేసెద
నపుడెట్లు హరిభజింపుము మనసా॥ ౩౪

క॥ పరులసమున్నతి గనుగొని। పురపుర బొక్కుచును దు
ష్టబుద్ధి నసూయా। భరమును మత్సర మొందక। స్థిర
ముగ సంతతము హరిభజింపుము మనసా॥ ౩౫

క॥ శిరమున సగుండెలదొంతిని। మరునకనాట్యంబు సలుపు
మానవుగతిమం। దిరకృత్యంబులు జరుపుచు। స్థిరము
గ సంతతము హరిభజింపుము మనసా॥ ౩౬

క॥ పరుసము సోకిన యినుమె। వ్వరు సనుపసిడియగునట్లు బల
బాలిశుడు హరిన్। స్మరియింప సుజనుడగును। చ్చెరువు
గ సంతతము హరిభజింపుము మనసా॥ ౩౭

క॥ తల్లియుదరమున సదోచిన। తొల్లివివేకంబు దొలగి మురి
తము లెల్లం। జెల్లుగ జేసెదు తుదిబో। జెల్లునె సుగతికిని
హరిభజింపుము మనసా॥ ౩౮

క॥ కలలో గానంబడునది। తెలివిని గల్లయగునట్లు తెల్విని
నీక।న్నులకగపడునది బొంకని।. చెలువొందెడు భక్తి
హరిభజింపుము మనసా॥ ౩౯

క॥ పదివేలేండ్లకునైనను। దుదిచావునిజంబుదీనితో నిం
కీహ। త్రిదియేలవిరాగముమం। చిదియనిసంతతము
హరిభజింపుముమనసా॥ ౪౦

క॥ హరిసర్వలోకవిభుడని।హరిసంశ్రిత సులభుడనియు
హరిశాంతిక్రుపా।పరుడనియెఱింగిహరిక।ర్చెవుగసం
తతముహరిభజింపుముమనసా॥ ౪౧

క॥ ఎందఱతలిదండ్రులుమఱి।యెందఱుసోదరులు భా
ర్యలెందఱుసుతులై।రెందఱిదివరకు నెవరికి ।జెందెదు
వగనీవుహరిభజింపుముమనసా॥ ౪౨

క॥ తనదేహమెతనకెరవన। దనకొడుకులుసతంబనంగద
లపగనెటులో।నదిని శ్చయించిపాప్రిం।చినమూఢత
విడిచిహరిభజింపుము॥ ౪౩

క॥ సంచితపుణ్యావశంబున।సంచితపరలోక సౌఖ్యమల
నదునదికాం।క్షించెదవయేనిప్రీతిన।చించెద సంతత
ముహరిభజింపుము॥ ౪౪

క॥ ఎన్నటికి మాతృగర్భం।బన్నదిచొరకుండజేసి య
త్యున్నతమై।యెన్నదగుపదమొసంగును।చెన్నుగసం
తతముహరిభజింపుము॥ ౪౫

క॥ దేహముమాంసాసృక్సం। వాహముజననమరణప్ర
వాహముదుఃఖ।గ్రాహమగుదీనిపైనిడు। స్నేహము
సంతతముహరిభజింపుము॥ ౪౬

క॥ తిన్నదియెతినుటకనులం।గన్నదియేకనుటయున్నగా
నైదైన।విన్నదియెవినుటజన్మకు।చెన్నగుఫలమానె
హరిభజింపుము॥ ౮౭

క॥ ప్రతిదినముభూతజాలము।గతియింపగజూచి క్షితిగల
గని తృష్ణా।నతి వైభోగములందగ।క్షితిదల చెదు వ
లదు హరిభజింపుము॥ ౮౮

క॥ ఇప్పటిసుఖంబెనిజమని।గొప్పదియని యెంచియుక్తి
గోరకనయమును।దప్పిచరించెద వేమని। చెప్పదుని
స్సంక హరిభజింపుము॥ ౮౯

క॥ తిరముగభువినుండెడిసదా।కపరమాణువు పేదటంచు
బహుబుద్ధివిని। వెరగియు భ్రమగొనుటేటికి।చిరసౌ
ఖ్యముగల్గు హరిభజింపుము॥ ౯౦

క॥ లేశముగుకనకమునకై। మాశనొకమనుష్యుగొల్లు
ననిశము బరమా।ధముని సేవింపచిర।శ్రీశర్మముగొద
వు హరిభజింపుము॥ ౯౧

క॥ ఏయూరునొ యేమడవినొ। యే మెడనె కాలమున
నో యేవిధముననో।పాయువుజీవం బాపయు। సేయ
నుపని యేమిహరిభజింపుము ౯౨

క॥ ఎచ్చటశోకచ్యుతియగు।నెచ్చట రోగైకశూన్యమౌ
చ్చటనభయం।బచ్చటికేగిసుఖించెదు। చెచ్చెరనివిం
క హరిభజింపుము॥ ౯౩

క॥ వాతము పైత్యము శ్లేష్మం । బాతతముగ గ్రమ్ముకొని నన
యమరాట్భటు, లాగ్రముగ నిన నశక్యము । శ్రీ ధ
రుణీవిభుని హరి భజింపుము॥ ౫౪

క॥ గృహమందుండు ధనాదులు । దహనస్థలికేగు దేహము త్రి
నబంధుసఖుల్ । సహచరములఘువృషంబులు । స్పృ
హలేమిటికింక హరి భజింపుము॥ ౫౫

క॥ సులభము మూర్ఖము మాయని । తలపుచు నెద్దానిగన్న ।
దానివయి వమి । న్నలుపక నన్నిటస్తృప్తిం । జెలగుచు స
గదొలగి హరి భజింపుము॥ ౫౬

క॥ పరధనపరదారరతిం । దిరుగక దుర్జనులసంగతి స్సరుగ
కన । త్పురుషప్రియుక్తి మనువక । చిరతరసద్భక్తి హరి
భజింపుము॥ ౫౭

క॥ హరి నంటుచు హరి జూచుచు । హరికథలను వినుచు నెప్పు
డు హరిహరియనుచున్ । హరిశరణాగారిణించుము ।
సిరియురమున నను హరి భజింపుము మనసా ౫౮

క॥ తనువున్నప్పుడె యూపిరి । చనకున్నప్పుడె పరాకు జని
యింపక గా । న్నను మన్నప్పుడె మతిబి । ల్చినబల్కి నయు
పుడె హరి భజింపుము మనసా॥ ౫౯

క॥ అల్లదె సంక్రమణము మఱి । యల్లదె సంవత్సరాదియని
పొంగదు మే । ల్లెల్లగబ్రతుకను దివసము సు । జెల్లుటనల
పవయొ హరి భజింపుము మనసా॥ ౬౦

క॥ యమహింసాతినిరాకరణము। భ్రమలోభభయాదిలేమి
రభాస్కరమునుజ్ఞా మరుత్సాక్షిమురవిధ్వంసిమహా
త్మస్మరణంబుహరిభజింపుముమనసా॥ ౬౧

క॥ హరిమయము జగంబంతయు। హరియు జగత్స్వయము వె
లంచుహరిజగములకెం।తరమేమియు లేదనిసుధి। చి
రముగనీవెరిగి హరిభజింపుముమనసా॥ ౬౨

క॥ ఏయదినాయదికాదని। నీయదిసర్వమని నేనునీవాడ
నుగా। నేయనిచెప్పుడునన్నెడ। సేయకబ్రోవుమని
హరిభజింపుముమనసా॥ ౬౩

క॥ అజ్ఞానముచేతయథా। గజ్ఞానములేక భేదతంగనుచు ని
జా।త్మజ్ఞానమువిడిచెదుత। జిజ్ఞాసయుగల్గిహరిభజింపు
ముమనసా॥ ౬౪

క॥ పుట్టుచుగిట్టుచునుండెడి। యట్టితనువులెత్తి బిట్టుయ
త్నించెదవే। విట్టిమనుజత్వమొందియు। జెట్టతనంబేల
హరిభజింపుముమనసా॥ ౬౫

క॥ ఎవ్వారిమాయనెసంగెకె। నవ్వనజభవాది దివ్యులతి
మోహితులై। నివ్వెరగాంచెదరవ్విభు। జివ్వనభక్తి
యమెసగ హరిభజింపుముమనసా॥ ౬౬

క॥ ఇలసంసారమహాటవి। నలకామాదులనుచోరులనిశ
ముజ్ఞానో।జ్జ్వలరత్నమపహరింపగ। జెలగుచునున్నా
రు హరిభజింపుముమనసా॥ ౬౭

క॥ దుస్తరభవాబ్ధితరణియు। విస్తృతమోహాంధకారవి
ఘనుండలుడున్। నిస్తులగుణగణమునిరా। డస్తోత్ర
ప్రస్తైన హరిభజింపుము॥ ౬౮

క॥ భోగాసక్తిని బుధ్యా। త్యాగముగా కించిపాపమార్జిం
పుచుని। చ్చాగతిజరియించెదవి। స్వీగతిగలుగునటు
హరిభజింపుము॥ ౬౯

క॥ కడుపునబడినది మొదలుగ। విడువక వ్యాపార్యపుగ్రి
హింపవెంబడిదిరుగుం। గడుకొనదుర్గ్రసనంగతి। విడు
తెరువునబోక హరిభజింపుము॥ ౭౦

క॥ ఇంతకుమును జూచితివా। యెంతకుపురికే తోవారి
యొకనికిన్నై। యెంతయు వగచెదవట్టె। చింత్యముదుని
న్నహరిభజింపుము॥ ౭౧

క॥ ఇంద్రియవశతనుగ వెనుక। న్నింద్రియపక్షి బడితని
దయొరిగినమ। స్వేంద్రియజయము గొనిప। శ్చాత్ప్ర
తాకుడను హరిభజింపుము॥ ౭౨

క॥ నమ్మితనుగొల్చువానిని। నెమ్మిగరక్షేలుమ
నుశీఘ్రముగసందేహముబో। యిమ్మరమావిభుని హ
రిభజింపుము॥ ౭౩

క॥ కూరుడగుదుస్ససేనుడు। కౌరవసభద్రౌపదిసుదతి
గావించుమహా। ఘోరపుపసికతుయముగ।
స్ఫుటహరిభజింపుముమనసా॥ ౭౪

క॥ నిత్యపదార్థంబందున। నిత్యత్వము నిత్యమందు నిత్యత్వ
ము గా। నిత్యము నూహింతువనా। చిత్యము నిత్యాదగు
హరిభజింపుము మనసా॥ ౭౫

క॥ లోకస్థితిగను గొనఁబుధ। లోకము విస్మయముగా విలో
కము సేయుఁక్। లోకమున కెలువ లెజూచుచు। శ్రీకమ
లవరాక్షు హరిభజింపుము మనసా॥ ౭౬

క॥ లభ్యమౌ నసుఖము కలుగని। భవ మొదలగ లేక నెగులుప
డియెదవు పృధ। ర్భవము గుభ్రి మపితువిరిగిన। జీవరకుని
స్త్రంల హరిభజింపుము మనసా॥ ౭౭

క॥ పరిశోభిత తేజోమయుడై। సకలాంతర్మధ్యభాగ సంశో
భితుడై। యకలంక స్థితి వ్యాపిం। చికడున్ వెలుగొందు
హరిభజింపుము॥ ౭౮

క॥ జగదంతరాత్ముడై యు। జగమందొనరించు సకలజసకల
త్యములం। దగనీక్షించుచు దానా। ళ్లిగ వెల్గుచునుం
డు హరిభజింపుము మనసా॥ ౭౯

క॥ ఎందుండి యేమిపనికై। యిందులకే తెంచితింక నేనె
వ్వాడనం। చుందలపోయవు మోహము। జెందెద విదిత
గదు హరిభజింపుము మనసా॥ ౮౦

క॥ తత్త్వము తెలియక హంకా। రత్వము సత్త్వాదిగుణాపర
త్వము సవివేకత్వము గానక లోకరు। చిత్వముగ నసగు
నా హరిభజింపుము మనసా॥ ౮౧

క॥ ఎంతటికాలముగడిపిన। నెంతటివాడైనధ్యాన మెడస
లుపక శ్రీ। కాంతునిమదించిననంతకు। చెంతకు జననం
డు శ్రీహరిభజింపుము॥ ౮౨

క॥ ఈతనువునిల్చినంతకు। నీతనుసంబంధులవల నెవర
గుదురొన్నీ। యాతరినీవేమగుదువొ। చేతనమున్నపుడె
హరిభజింపుము॥ ౮౩

క॥ కోరుదువుపుణ్యఫలమును। నేరవు పుణ్యమునొనర్పనీ
వఘఫలముం। గోరవఘమేయొనర్చెదు। చేరునెటుల్
సుగతిహరిభజింపుము॥ ౮౪

క॥ ఇహసుఖమునమ్మిపరగసుఖ। మహహాహాయొక్కింతయైన
కాయుష్యముప్ర। త్యహముమువ్యర్థంబుగజేసి। సిహరిం
చెదవేలహరిభజింపుము॥ ౮౫

క॥ జననియుసత్యముజ్ఞానము। జనకుడుధర్మంబుభ్రాతస
ఖుడుదయయుగే। హినిశాంతిక్షమయుసుతుడౌ। చిన
బంధువులంచుహరిభజింపుము॥ ౮౬

క॥ వేదంబులుశాస్త్రములువి। వాదంబులొనర్చిచెప్పునై
కుంఠునిశ్రీ। పాదంబులునిత్యసుఖ। శ్రీదంబులటంచు
హరిభజింపుము॥ ౮౭

క॥ జననంబాదిగ బాపము। లొనరించుటె కానిపుణ్య
మొనరుపనెరుగన్। ననునెటుబ్రోచెదొ శివని। చిన
ప్రేమనటంచుహరిభజింపుము॥ ౮౮

క॥ ఒకదినముకన్న నొకదినమకటా ఫలమున్నదే మొహము
నిచూత్రమున। నొక్కయింతకలుగ దిదిమా। చికదంగని
శ్చలతహరిభజంపుము॥ ౫౯

క॥ అక్కటయుత్తరనిమిషము। నిక్కముగా బ్రతికియుం
టనిశ్చయమును లే। దిక్కరణజీవితాశకు। జిక్కగవ
చ్చునటెహరిభజింపుము॥ ౬౦

క॥ బలువిడిరొక్కముగూర్చిన। బలువిద్యలు నేర్చుకొన్న
ఫలమేమియు లే। దలగోవిందునిదలచుటె। చెలువగుఫ
లమనుచుహరిభజింపుము॥ ౬౧

క॥ ఎట్టినుకృతంబు చేతనొ। యిట్టిదియారాజ్యమొదవెనీజ
న్మమునరా। బట్టుటకష్టంబిటపై। జెట్టితలపులుడిగిహరిభ
జింపుము మనసా॥ ౬౨

క॥ శిరమున నరత్నకిరీటం। బురమున శ్రీదేవికౌస్తుభోజ్జ్వల
మణియుం। గరములశంఖము చక్రము। చిరముగ జెలు
వారుహరిభజింపుము॥ ౬౩

క॥ ఈపురముఏమపురముగ। గాపురముండెవవిదెంత కా
లము చేపో। మాపో కాలునిదూతల। చేపట్టు నుపడెను
హరిభజింపుము॥ ౬౪

క॥ ఇతరధ్యానము లేకను సతతమువనజాతనేయు జనుల
కుసుఖసం। తతులనొసగూర్తునని యొసగి। శ్రీవత్సాం
కైనహరిభజింపుము॥ ౬౫

క॥ పాపములం దొలగింపగ। నాపదలం గడవ బెట్టన ఖిలశుభ
ములం। జేపడగ జేయదిక్కు-క। శ్రీపతి యోయనుచు హరి
భజింపుము॥ ౯౬

క॥ వైకుంఠము గోల్పోకెద్దడి। లేకుండగ బ్రతికియుంట లేశము
శ్రమము। లేకుండగ మృతినొందుట। చేకూడదు గాన
హరిభజింపుము॥ ౯౭

క॥ జలజభవాండము లోపల। గలజీవుల నెల్లమాయ గైకొని
లీలం। గలిగించి పెంచి తుంచుచు। జెలగుచు నున్నట్టి
హరిభజింపుము మనసా॥ ౯౮

క॥ ఇయ్యెడ నెయ్యది చేసిన। నయ్యెడ నగుదద నుభూతియు
టుగావునగి। డయ్యెడు పనులిక నెయ్యవి। చెయ్యక సంతత
ముహరిభజింపుము మనసా॥ ౯౯

క॥ రక్షింపుము నను కరుణా। కటాక్షింపుము నను శరణదాన
పహరణా। వీక్షింపుము మద్విపత్తుల్। శిక్షింపుము టంచు
హరిభజింపుము మనసా॥ ౧౦౦

క॥ భక్తులకును రక్తుడుగు। ముక్తుడునన కాదియోగి యోగ
ధ్యానా। సక్తమువిరుదు పుర్య। భిషక్తమునైనట్టి హరి
భజింపుము। ౧౦౧

క॥ ఏదేవునియూర్పులఖిల। వేదములే వేదములను విశ్వంబె
ల్లం। బాద్యమర్చావరంబవరా। శ్రీదేవుండైన హరిభజింపు
ము॥ ౧౦౨

క॥ బ్రహ్మాదిసేవ్యమానుడు। బ్రహ్మానందానుభవుడు బ్రహ్మమయుండౌ। బ్రహ్మాండకలితజఠరుడు। జిహ్మగతల్పుడగు హరిభజింపుము॥ ౧౦౩

క॥ ఆలింపుము సత్కథలం। బాలింపుము సుజనమైత్రి బాపపుతృష్ణం। జాలింపుము హితమును పరి। శీలింపుము వేగ హరిభజింపుము॥ ౧౦౪

క॥ పాకములందుండియు సుఖ। జాకయుతదుర్విచిగ్రహింప జాలనియట్లు। స్తోకశరీరములాత్ముడు। చేకొనియుంటడల హరిభజింపుము ౧౦౫

క॥ అతిలోకచరిత్రునక। ప్రతిహతమహనీయసత్ప్రభావునకఖిల। క్షితిధరునకు నీకునమ। స్కృతి జేసెదననుచు హరిభజింపుము॥ ౧౦౬

క॥ ఇద్ధాత్రిమీదనెవ్వడు। శ్రద్ధాభక్తులను దీని. జదువు నవానిన్। శుద్ధాత్మునిగా జేసి ప్రసిద్ధిగ బ్రోవుమని హరిభజింపుము ॥ ౧౦౭

క॥ ఖ్యాతిగ శ్రీతాతకులో। ద్భూతుని శ్రీరామయోగిభూసురు బుణ్యో। పేతునిగ జేయు లక్ష్మీ। చేతోంబుజమధుపు హరిభజింపుము॥ ౧౦౮

క॥ మఙ్గళము శార్ఙ్గధరునకు। మఙ్గళము మురాదిదైత్యమదహరునకు స। న్మఙ్గళము నీకు ఘనతను। శృఙ్గారునకనుచు హరిభజింపుము మనసా॥ ౧౦౯